క్లుప్తంగా

బీసీల హక్కుల కోసం పోరాడుదాం



నిజామాబాద్‌నాగారం: బీసీలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాటం చేయాలని బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బొబ్బిలి నర్సయ్య అన్నారు. సుభాష్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ విద్యా సంస్థలో బుధవారం సంఘం జిల్లా కమిటీ నూతన కార్యవర్గానికి నియామకపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలు ఐక్యంగా ఉండాలన్నారు. సంఘం జిల్లా సెక్రెటరీగా కస్తూరి కృష్ణ, నగర వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, మహిళ విభాగం జిల్లా సెక్రెటరీగా లావణ్య, ఈసీలుగా రాజ సులోచన, సుమలత ఎంపికయ్యారు. జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, నాయకులు రేవంత్, సుజిత్ ఠాకూర్, మురళి, శ్యాం, స్వప్న, శివకుమార్, వినోద్, చైతన్య కృష్ణ, ప్రవీణ్ కుమార్, స్వామి యాదవ్, అహ్మద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారు బుధవారం నగరంలో పుస్తకాలతో నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. బడ్జెట్ సమావేశాలకు ముందుగానే విద్యారంగం అభివృద్ధి కోసం స్పష్టమైన నివేదికను ప్రభుత్వం తయారు చేయాలని సూచించారు. సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు రాచకొండ విగ్నేష్, మహేష్, దీపిక, సందీప్, గణేష్, సురేష్, బాబురావ్ వరదరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని విశ్వ వికాస్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పాల్గొని, మాట్లాడారు. క్రీడలు, విద్య ద్వారా పాఠశాల సమగ్ర అభివృద్ధిని పెంపొందించడాన్ని అభినందించారు. ప్రిన్సిపాల్ సుష్మిత మాట్లాడుతూ.. వివిధ క్రీడా కార్యక్రమాలను నిర్వహించడంలో, సమన్వయం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి వారి కృషి, నిబద్ధతను నిరూపించిందన్నారు.

ఘనంగా బీఎల్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



ఖలీల్‌వాడి: నగరంలో బుధవారం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ నగరంలోని జిల్లా కార్యాలయం వద్ద 'లాల్ నీల్' పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ రాజకీయ ఎత్తుగడలను బహుజనులు చిత్తు చేయాలని కోరారు. పార్టీ ప్రతినిధులు సబ్బని లత, గీతాంజలి, దండు జ్యోతి, మధు, అజయ్, సహదేవ్, గంగాధర్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను బుధవారం మండలకేంద్రంలో సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ.. జీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న వనపర్తి జిల్లాకేంద్రంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలకు కార్మికులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. నాయకులు సాయాగౌడ్, గోసంగి రాములు, సురేష్, గంగారాం, సాయిలు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరిస్తా




నగరంలో పర్యటించి, సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, అధికారులు

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో విస్తృత పర్యటన

నిజామాబాద్‌నాగారం: నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని, అందుకే డివిజన్లు, కాలనీల్లో పర్యటిస్తున్నానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా తెలిపారు. నగరంలోని 7వ డివిజన్ రోటరీనగర్, సాయిప్రియా నగర్, చంద్రనగర్ కాలనీలో బుధవారం ఆయన మున్సిపల్ కమిషనర్ మకరంద్‌తో కలిసి పర్యటించారు. వారు స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ.. డ్రెయినేజీలు, రోడ్లు సరిగా లేక నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం వైఫల్యం వల్ల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. డివిజన్లలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరించేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్పొరేటర్ సుక్క మధు, ఆనంద్, మఠం పవన్, గిరిబాబు, చిన్నకరి నరేష్, నంద కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రింగ్ రోడ్డు రద్దు చేయాలి..

మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన 100 ఫీట్ల రింగురోడ్డును రద్దుచేసి ఫైనల్ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని, రింగ్ రోడ్డు బాధితుల కమిటీ కన్వీనర్ రామ్మోహన్‌రావు, కోకన్వీనర్ గోదావరి ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. బాధితులతో, టౌన్ ప్లానింగ్ అధికారులతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే, కమిషనర్ ఇరువురు వారికి హామీలు ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, రాములు, రూప్‌సింగ్, రాజు, పుండరీ, రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు ఆర్టీసీ డ్రైవర్లు



డ్రైవర్లను సన్మానిస్తున్న అధికారులు

ఖలీల్‌వాడి: ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణకు మారుపేరని, ప్రమాదాలు జరగకుండా తగిన ముందు జాగ్రత్తలు తీసుకుంటారని ఆర్ఎం జానీరెడ్డి, ఎంవీఐ కిరణ్, ట్రాఫిక్ సీఐ చందర్‌రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నిజామాబాద్–1, 2 డిపోలలో బుధవారం డ్రైవర్స్ డే సందర్భంగా డ్రైవర్లకు సన్మానం నిర్వహించారు. దీంతో పాటు నిజామాబాద్ రీజియన్ పరిధి లోని అన్ని డిపోల డ్రైవర్లను ఆహ్వానించి పుష్పాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు, డిపో వారిగా డ్రైవర్లకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు తెలిపారు. ఎంపిక చేయబడ్డ ముగ్గురు అత్యుత్తమ డ్రైవర్లను సత్కరించారు. డిపో మేనేజర్లు బియస్ ఆనంద్, ఎస్ సాయన్న, సూపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్తమ డ్రైవర్లు..

నిజామాబాద్–2 డిపోలోని ఎస్ లక్ష్మన్, ఎండీ కరీమ్, వి విశ్వనాథ్, జె మురళి. నిజామాబాద్–1 డిపోలో ఎ గాంధీ, బి రాజేందధర్, ఎస్ సాయిలును ఉత్తమ డ్రైవర్లుగా గుర్తించినట్లు ఆర్ఎం జానీ రెడ్డి తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

■ తపస్ ఆధ్వర్యంలో..



సిరికొండ: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం తహసీల్దార్ రవీందర్‌రావు ఆవిష్కరించారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఎస్సై రమేష్, తపస్ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, కార్యవర్గసభ్యులు రాచర్ల గంగాధర్, మండలాధ్యక్షుడు నర్సాంగరావు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, గౌరవాధ్యక్షుడు మోతీలాల్, బాలాజీ, భోజన్న, రాజేందర్, పరిపూర్ణచారి, రంజిత్, అమృత, లావణ్య, కృష్ణవేణి పాల్గొన్నారు.

■ వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌నాగారం: వడ్డెర వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను బుధవారం నగరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇడ్డగొట్టి సాయిలు మాట్లాడుతూ.. వడ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సంఘం ప్రతినిధులు ఓడన్న, ఎత్తరి చంద్రర్, బండారి ఎల్లయ్య, సాయిహేందర్, ఎల్లయ్య, ఎర్ర సాయిలు, లింబయ్య, పాపన్న, నర్సయ్య, పెద్దసాయిలు, గంగారాం, రాజు, నర్సయ్య, రాములు, ఆనంద్, మహిపాల్, దేశెట్టి రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

■ బీఎస్ఎం ఆధ్వర్యంలో..



సిరికొండ: హైదరాబాద్‌లో బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క బంజారా శక్తి మూమెంట్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. బీఎస్ఎం వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్‌నాయక్ మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవమైన సంత్‌సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని మంత్రి సీతక్కను కోరారు. నాయకులు రవినాయక్, రమేష్‌నాయక్, రవికుమార్, దేవేందర్, దిలీప్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

క్రికెట్ పోటీలు ప్రారంభం



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో బుధవారం సాకలి సాయిలు జ్ఞాపకార్థం సీనియర్ క్రికెటర్ల క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఫ్రెండ్స్ యూత్ సీనియర్ టీం విజేతగా నిలిచింది. విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. మనోహర్‌గౌడ్, కుంట గంగారెడ్డి, కన్నె తిమ్మన్న, రమేష్‌రెడ్డి, అగ్గు మహేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిని కలిసిన జిల్లా నేతలు



ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీప్‌దాస్‌మున్షీని బుధవారం జిల్లా కాంగ్రెస్ నేతలు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, ఒబీసీ జిల్లా అధ్యక్షుడు రాజనరేందర్‌గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వైశాక్షి సంతోష్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే ఎంపీ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆమె వారికి సూచించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు రక్తపరీక్షలు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వినాయక్‌నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థులకు బుధవారం రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారి అరవింద్, అజమాత్, ప్రిన్సిపాల్ రాగాలత పాల్గొన్నారు.

గోమాతకు అంత్యక్రియలు

సుభాష్‌నగర్: నగరంలోని శంకర్ భవన్ పాఠశాలలో, చంద్రశేఖర్ కాలనీలో గోమాత, దూడ మృత్యువాత పడటంతో బుధవారం విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి ధాత్రిక రమేష్ ఆధ్వర్యంలో వాటికి శాస్త్రోత్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు తిని అనేక ఆవులు మృత్యువాత పడుతున్నాయని, ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు భిక్షపతి, ధర్మేందర్, రణధీర్, బినయ్, మనోహర్, సాకేత్, శ్రీకాంత్, సాయిప్రసాద్, సత్యనారాయణ, చంద్రకాంత్, భార్గవ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆటో డ్రైవర్ ఇస్మాయిల్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం నవయువ యూత్ సభ్యులు రూ.4500 నగదును అందజేశారు. యూత్ అధ్యక్షుడు శంకర్, రఘురాజ్, నరేష్, రంజిత్, ఫారూఖ్, మోహన్, అశోక్, పరమేశ్వర్, హేమంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

27న పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్

సిరికొండ: మండల కేంద్రంలోని పశువైద్యశాలలో ఈనెల 27న పెంపుడు కుక్కలకు యాంటీ రేబీస్ వ్యాక్సిన్ ఉచితంగా వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. పెంపుడు కుక్కలకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఈ టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పెంపుడు కుక్కల యాజమానులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెక్కు పంపిణీ



ధర్పల్లి: మండలంలోని డీబీతండాకు చెందిన జీవన్‌కు వికలాంగుల శాఖ ద్వారా రూ.యాభై వేల చెక్కు మంజూరైంది. ఈసందర్భంగా చెక్కును ఎంపీపీ నల్ల సారికహన్మంత్‌రెడ్డి బుధవారం లబ్ధిదారుడికి అందజేశారు. ఎంపీటీసీ స్వామి, నజీర్, సంతోష్, రవి, రవీందర్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఖలీల్‌వాడి: బీడీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు కార్మికులతో కలిసి బుధవారం జిల్లా కేంద్రంలోని శివాజీ బీడీ కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వర్, వెంకన్న మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం నాసిరకం తునికాకు, తంబాకును కార్మికులకు ఇస్తూ, నెలకు కేవలం తొమ్మిది రోజులు మాత్రమే పని కల్పిస్తుందని ఆరోపించారు. అవసరం మేరకు నాణ్యమైన తునికాకు, తంబాకు అందివ్వాలని పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. కంపెనీ మేనేజర్ వచ్చే నెల నుంచి పనిదినాలు పెంచుతామని, మంచి తునికాకు, తంబాకు ఇస్తామని, వేజ్ స్లిప్పులు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సంఘం ప్రతినిదులు ముత్తెన్న, సుధాకర్, మల్లేష్, కిషన్, సాయరెడ్డి, మురళి, లలిత, చిన్నమల్లవ్వ, భారతి, జమున, బుచ్చమ్మ, వినోద, రాణి పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్ల హక్కుల రక్షణకు చర్యలు తీసుకోవాలి



సుభాష్‌నగర్: అంగన్‌వాడీలు, ఆశా, ఎండీఎం, కస్తూర్బాగాంధీ, ఉపాధి హామీ, వీఓఏలు, సర్వశిక్షా అభియాన్, తదితర 72 స్కీమ్‌ల వర్కర్ల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శంకర్‌గౌడ్, నూర్జహాన్ కోరారు. ఈమేరకు బుధవారం ఎంపీ కార్యాలయంలో పీఏ నారాయణకు వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐసీడీఎస్, ఎండీఎంఎస్, ఎన్‌హెచ్‌ఎం తదితర స్కీమ్‌ల ప్రయివేటీకరణను ఆపాలని, బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలన్నారు. నాయకులు వాణి, భూమవ్వ, అనీష్, అనసూయ, సరస్వతి, సరిత, స్వప్న, శోభ, సునీత, రేణుక, సుకన్య, చామంతి లక్ష్మీ పాల్గొన్నారు.

నేడు నిజామాబాద్ రూరల్ మండల సమావేశం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ బానోత్ అనూష అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు నివేదికలతో సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు. ఎంపీటీసీలు, సర్పంచులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

29న మోపాల్‌లో..

మోపాల్: మోపాల్ మండల సమావేశం ఈనెల 29న ఎంపీపీ లతా కన్నీరాం అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లింగం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల అధికారులు నివేదికలతో రావాలని, ఎంపీటీసీలు, సర్పంచులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

డొంకేశ్వర్(ఆర్మూర్): తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగుల జిల్లా సంఘం కార్యవర్గం ఏర్పడింది. జిల్లా అధ్యక్షుడిగా రామ్‌జీనాయక్, కార్యదర్శిగా గొండస్వామి, సహాయఅధ్యక్షులుగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, రవి, జాయింట్ సెక్రటరీగా పాషా, కోశాధికారిగా కళావతి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు ఆయా జిల్లా శాఖల అధికారులను కలిసి సన్మానించారు.

ఆర్టీసీ కాలనీ కమిటీ ప్రమాణ స్వీకారం

మాక్లూర్: మండలంలోని మానిక్‌బండార్ శివారులోని ఆర్టీసీ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. కాలనీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా సురేశ్ రాజేందర్, ప్రధాన కార్యదర్శి మీసాల రోహిత్, ఇతర సభ్యులు ప్రమాణం చేశారు.

నగరంలో బీఆర్ఎస్ సమావేశం

నిజామాబాద్‌నాగారం : మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా బుధవారం రాత్రి బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా కేంద్రంలో పార్టీ భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. సమావేశంలో మేయర్ నీతూకిరణ్, నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే బాలికల సాధికారత సాధ్యం



నగరంలో మాట్లాడుతున్న సీడీపీవో సౌందర్య



సిరికొండలో ప్రతిజ్ఞ చేస్తున్న బాలికలు

నిజామాబాద్‌నాగారం: కేవలం విద్య ద్వారా మాత్రమే బాలికల సాధికారత సాధ్యమని నిజామాబాద్ ఐసీడీఎస్ అర్బన్ సీడీపీవో సౌందర్య తెలిపారు. నగరంలోని మైనార్టీ రెసిడెన్షియల్ ధరంపురి హిల్స్‌లో బుధవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.. బాలికలకు అవసరమైన సూచనలు కల్పిస్తూ, అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు– సమస్యలు, బాలికల హక్కులు, రక్షణ గురించి వివరించారు. కౌన్సిలర్ జమ్రు, స్వప్న, ప్రిన్సిపల్ ఫీబా క్రిస్టినా, సూపర్‌వైజర్ ఫర్హత్, నందిని, వినోద పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్, ఆదర్శ పాఠశాలలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కిశోర బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది అనిత, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వందన పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ, ప్రభుత్వ సలహాదారుడికి సన్మానం



ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న నేతలు



షబ్బీర్‌అలీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



టీఎన్జీవోల ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి/సుభాష్‌నగర్: ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జిల్లా కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. నాయకులు ఈరంటి లింగం, సుభాష్ జాదవ్, కో కన్వీనర్ సంగం సాయిలు, మారుతి, రాజనరేంద్రగౌడ్, వైశాక్షి సంతోష్ ఉన్నారు. అలాగే షబ్బీర్ అలీని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు కలిసి, సన్మానించారు. నాయకులు నేతికుంట శేఖర్, పోల శ్రీనివాస్, సతీష్, ఉమా కిరణ్ ఉన్నారు.

విద్యార్థికి అభినందన



సిరికొండ: మండలకేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థి కె రోహిత్ జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య బుధవారం తెలిపారు. ఈ నెల 28 నుంచి చత్తీస్‌ఘడ్ రాష్ట్రం కోర్బ జిల్లాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో అండర్–14 విభాగంలో రోహిత్ పాల్గొననున్నాడు. దీంతో విద్యార్థిని ప్రిన్సిపాల్ బుధవారం అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మల్కాపూర్ (ఎం) జెడ్పీహెచ్ఎస్ పదోతరగతి విద్యార్థి మాగని నందకిషోర్ ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీల్లో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం సూర్యనారాయణ తెలిపారు. ఈమేరకు బుధవారం పాఠశాలలో విద్యార్థి నందకిషోర్, గణిత ఉపాధ్యాయుడు రాఘవాపురం గోపాలకృష్ణను అభినందించారు. ఉపాధ్యాయులు సిరాజ్‌హుస్సేన్, రమేష్, ఆనంద కుమారి, లక్ష్మణ్, సాయిలు, మధుకర్, శ్రీలత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

సిరికొండ: మండలంలోని తూంపల్లి ఎంపీటీసీ లింగం బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు బాలరాజ్‌నాయక్, రాజేశ్వర్‌గౌడ్, మోజీలాల్, సంతోష్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు


చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,100	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,108		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 హనుమాన్(తెలుగు) - 10.25, 1.30, 4.35, 7.40, 10.40
- స్క్రీన్-2 గుంటూరుకారం (తెలుగు) - 1.20, 7.30, 10.30; నా సామిరంగ - 4.30, 10.35
- స్క్రీన్-3 ఫైటర్(హిందీ) - 10.00, 1.00, 4.10, 7.20, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 ఫైటర్(హిందీ)-3డీ - 8.40, 12.15, 3.50, 7.25, 11.00
- స్క్రీన్-2 హనుమాన్(హిందీ)-11.30, 3.20, 6.40, 10.00
- స్క్రీన్-3 గుంటూరుకారం-12.10, 6.50, 10.10 హనుమాన్(హిందీ)-3.00
- స్క్రీన్-4 నాసామిరంగ (తెలుగు)-1.00, సైంధవ్ (తెలుగు) - 4.20, నా సామిరంగ - 7.20, 10.30

దేవి హనుమాన్(తెలుగు)

నటరాజ్ ఫైటర్(హిందీ)

లలితామహల్ గుంటూరు కారం(తెలుగు)

విజయ్ సైంధవ్(తెలుగు)